క్లుప్తంగా

సీఎంను కలిసిన ఎమ్మెల్యే



తిరుమలగిరి : సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : హైదరాబాద్‌లోని సీఎం కార్యాలయంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే మందుల సామేల్ కలిశారు. ఈసందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.

సీఎంను కలిసిన గోరెంట్ల వాసులు

మద్దిరాల : మండల పరిధిలోని గోరెంట్ల గ్రామానికి చెందిన రేవంత్‌రెడ్డి మిత్ర మండలి రాష్ట్ర నాయకుడు బద్దం వంశీరెడ్డి హైదరాబాద్‌లోని సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ నాయకులు తాళ్లపెల్లి సాయి, హరీష్, మెరుగు శ్రీను, జటంగి గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డికి పండితుల ఆశీర్వచనం



జగదీష్‌రెడ్డికి ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి నూతన సంవత్సరం సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి భవిష్యత్తులోనూ మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకుని ఆయురారోగ్యాలతో నిరంతరం ప్రజలకు సేవచేసేలా ఆ భగవంతుడి దీవెనలు ఉండాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీవేంకటేశ్వరస్వామి ప్రతిమను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన అభిషేక్ రెడ్డి



ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న సామ అభిషేక్‌రెడ్డి తదితరులు

అర్వపల్లి : భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని బుధవారం మండలంలోని కోడూరుకు చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో పార్టీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, వీరెల్లి వెంకట్‌రెడ్డి ఉన్నారు.

ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కు మాజీ జెడ్పీటీసీ శుభాకాంక్షలు

మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌లను బుధవారం బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, జాజిరెడ్డిగూడెం మండల మాజీ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. ఆయన వెంట దావుల కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.

మండల కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

తుంగతుర్తి : హైదరాబాద్‌లో ఫిబ్రవరి-3న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహించే లక్ష డప్పులు - వేల గొంతుల మహాసభను విజయవంతం చేయడానికి మహాసభల మండల నూతన కమిటీ బుధవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుడిపాటి కోటేష్, ఉపాధ్యక్షుడిగా జాజికల్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా బొంకూరి మధుసూదన్, సహాయ కార్యదర్శిగా చింతకుంట్ల లోకేష్, కోశాధికారిగా పోలేపాక రవి, సంయుక్త కార్యదర్శిగా మరికంటి సురేష్, సభ్యులుగా వెంపటి నరేష్, గడ్డం ఉమా, శివ, నరేష్, కిరణ్, రాము ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిప్పలపల్లి మల్లేష్ మాట్లాడారు. మహాసభకు మాదిగలు ఇంటికొక డబ్బుతో తరలిరావాలని కోరారు.

అల్పాహారం అందజేత

సూర్యాపేట : నూతన సంవత్సరం సందర్భంగా అఖిల భారత అయ్యప్ప ధర్మప్రచార సభ జిల్లా అధ్యక్షుడు రంగు ముత్యంరాజు-స్వాతి దంపతులు అల్పాహారం పంపిణీ చేశారు. పట్టణంలోని వివిధ కూడళ్లలో, దేవాలయం వద్ద ఉండే అనాథలు, నిరాశ్రయులకు ఆల్పాహారం, వాటర్‌బాటిల్, బిస్కెట్‌లు అందజేశారు. నిరాశ్రయులను చేరదీసి వారికి తోచిన సహాయం చేయాలని అప్పుడే దైవ అనుగ్రహం లభిస్తుందన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ఆత్మకూర్ (ఎస్) : పాతర్లపహాడ్ స్టేజీ వద్ద చర్చిలో కేక్ కట్ చేస్తున్న సభ్యులు



చివ్వెంల : ఉండ్రుగొండ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

తిరుమలగిరి : మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తమ ఇళ్ల ముందు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముగ్గులు వేశారు. పలు చోట్ల మహిళలు, యువకులు కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వేడుకల్లో ఎలాంటి అపశ్రుతులు చోటు చేసుకోకుండా స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయాన్నే ఇళ్ల ముందు రంగులతో పాత సంవత్సరానికి, వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముగ్గులు వేశారు. అనంతరం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో మాజీ ఎంపీపీ ధరావతు కుమారి బాబునాయక్, మాజీ వైస్ ఎంపీపీ జీవన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో యువకులు కేక్ కట్ చేసి ఆటపాటలతో ఆనందంగా గడిపారు. మాజీ మంత్రి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశానుసారం పార్టీ జిల్లా నాయకుడు నాగెల్లి అరుణ్‌కుమార్ మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల పరిధిలోని పెద్ద ముప్పారం గ్రామంలోని అమ్మ వృద్ధాశ్రమంలో పాస్టర్ సైమన్ చార్లెతో ప్రత్యేక ప్రార్థనలు చేసి వృద్ధులతో కేక్ కట్ చేసి వృద్ధులను సన్మానించారు. అనంతరం వారికి స్వీట్లు, పండ్లు, నగదు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్డిగూడెం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దగ్గుల మల్లయ్య, నల్లాని సందీప్‌రావు, డి.యాకయ్య, నాగెల్లి శ్రీనివాస్‌రావు, తీగల మల్లయ్య, బి.రవి, డి.వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ప్రజలు నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా కేక్‌ను కట్‌చేసి, ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే తుంగతుర్తి వరక్త సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా 2024 సంవత్సరానికి వీడ్కోలు, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం భక్తులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. నెమ్మికల్, పాతర్లపహాడ్ స్టేజి వద్ద చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నాగారం : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో యువతి, యువకులు డ్యాన్స్‌లు, బాణసంచా కాల్చి ఉత్సాహంగా నూతన సంవత్సరం వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో యువకులు, మహిళలు పాల్గొన్నారు.

చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, కేక్ కటింగ్

అర్వపల్లి : మండల పరిధిలోని రామన్నగూడెంలో గల కల్వరి ప్రేమ ప్రార్థన మందిరంలో బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్, నియోజకవర్గ అధ్యక్షుడు కేలోతు చంద్రశేఖర్ కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సంఘస్తులు నీలమ్మ, జానయ్య, సువార్త, రాజు, శ్రీకాంత్, ప్రవీణ్, సోమన్న, ఊషయ్య, మరియమ్మ పాల్గొన్నారు.



తుంగతుర్తిలో న్యూఇయర్ సందర్భంగా కేక్ కట్ చేస్తున్న యువతి, యువకులు



మద్దిరాల : అమ్మ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులను సన్మానిస్తున్న నాగెల్లి అరుణ్‌కుమార్



తిరుమలగిరిలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ముగ్గు వేస్తున్న మహిళలు



నాగారం : పసునూర్‌లో న్యూఇయర్ సందర్భంగా ముగ్గులు వేస్తున్న చిన్నారులు



తిరుమలగిరిలో కేక్ కట్ చేస్తున్న జిల్లా వైద్యాధికారి కోటాచలం



అర్వపల్లి : రామన్నగూడెం చర్చిలో కేక్ కట్ చేస్తున్న చంద్రశేఖర్

ఫణిగిరి బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించిన జడ్జి



ఫణిగిరి మ్యూజియంలో బౌద్ధ సంపదను పరిశీలిస్తున్న జిల్లా జూనియర్ సివిల్ కోర్టు జడ్జి

నాగారం : మండలంలోని ఫణిగిరి బౌద్ధ క్షేత్రాన్ని సూర్యాపేట జిల్లా జూనియర్ సివిల్ కోర్టు జడ్జి అపూర్వ రవళి కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె బౌద్ధ క్షేత్రం మ్యూజియంలో భద్రపరిచిన శిల్పాలను, బౌద్ధ స్థూప చైత్యాలను, మహాస్థూపాలు, బుద్ధుడి జాతక కథలను వివరించే చిత్రాలను పరిశీలించారు. బౌద్ధ సంపద విశిష్టతను పురావస్తు శాఖ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమీపంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు , దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జడ్జిని, ఆమె కుటుంబ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో పురావస్తు శాఖ సిబ్బంది గట్టు వీరయ్య, యాకయ్య, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ క్లబ్‌ను ఫ్యామిలీ క్లబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి



డైరీని ఆవిష్కరిస్తున్న కొప్పుల వేణారెడ్డి తదితరులు

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట పబ్లిక్ క్లబ్‌ను ఫ్యామిలీ క్లబ్‌గా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తానని పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం పబ్లిక్ క్లబ్ ఆవరణలో 2025 నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం నూతన సంవత్సర డైరీలను తయారు చేయించి సభ్యులకు అందిస్తున్నట్లు తెలిపారు. గత పాలకవర్గం నిర్వహణ లోపాలు వెలికి తీసి ఆడిట్ నిర్వహించి జనవరిలో కొత్త ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. భవిష్యత్తులో పబ్లిక్ క్లబ్ సూర్యాపేట పౌరులందరికీ ఉపయోగపడేలా తయారు చేస్తామన్నారు. కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ సహాయ కార్యదర్శి బొల్లెద్దు దశరథ, కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, సభ్యులు శనగాని రాంబాబు, పోలెబోయిన నర్సయ్యయాదవ్, నిమ్మల వెంకటేశ్వర్లు, రాచకొండ శ్రీనివాస్, గవ్వ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ

సూర్యాపేట : పట్టణంలోని 19వవార్డు భగత్‌సింగ్ నగర్‌లో కాంగ్రెస్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ గౌస్ ఆధ్వర్యంలో పీసీసీ సభ్యుడు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి నూతన సంవత్సర సందర్భంగా మున్సిపల్ కార్మికులకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి దాతలు సహకారం అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కక్కిరేణి శ్రీనివాస్, అమ్జద్ అలీ, అభినయ్, శెనగాని రాంబాబు, వాసు, మల్లేష్ పాల్గొన్నారు.

'పోరుబాట'ను జయప్రదం చేయాలి



కేక్ కట్ చేసి తినిపించుకుంటున్న నాయకులు

పెన్‌పహాడ్ : ప్రజా సమస్యలపై ఈ నెల 3నుంచి 8వ రకు నిర్వహించే పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి మాట్లాడారు. మండలంలో దీర్ఘకాలికంగా ఉన్నా ప్రజా సమస్యలపై సీపీఎం పోరుబాట చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సొంత ఇంటి కళ నెరవేర్చి ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన పేదలకు ఇవ్వాలని, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదల నుంచి గుంజుకున్న భూములను తిరిగి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని గాజులమల్కాపురం నుంచి నేలమర్రి, భక్తాళాపురం, తిరుమలగిరి వరకు వెళ్లే బీటీరోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.3కోట్ల 70లక్షలు మంజూరు చేసి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇంత వరకు టెండర్ పిలిచి పనులు ప్రారంభించకపోవడంతో ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. మండలంలోని రావిచెరువును రిజర్వాయర్ చేసి మినీ ట్యాంక్‌బండ్‌గా నిర్మించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, రణపంగ కృష్ణ, అడివయ్య, ఇరుగు రమేష్, బుచ్చిరాములు, నెమ్మాది పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

అరవిందమాతా సందేశం ఆచరణీయం

● మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



ధ్యాన గురువులకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ రమేష్‌రెడ్డి

సూర్యాపేటటౌన్ : అరవిందమాతా సందేశం సర్వ మానవాళికి ఆచరణీయమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బుధవారం పట్టణంలోని జమ్మిగడ్డలో గల శ్రీఅరవిందమాతా ధ్యాన్య కేంద్రంలో నిర్వహించిన సామూహిక ధ్యాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అరవిందమాతా కేంద్రంలో 40సంవత్సరాలుగా ధ్యాన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగించడం అభినందనీయమన్నారు. అరవిందమాతా ఇచ్చిన సందేశం అందరికీ ఆచరణీయంగా ఉందన్నారు. పాత వాటిని తీసి దూరంగా వేస్తూ కొత్త భవిష్యత్తును నిర్ణయించుకొని కొత్త ఆలోచనలతో ఆశాజనకంగా ముందుకు పోవాలన్నారు. పట్టణ, నియోజకవర్గ భవిష్యత్తుకు అరవిందమాతా సందేశాన్ని ఆచరిస్తూ ముందుకు సాగుదామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, నిర్వాహకులు వెంకటరమణారెడ్డి, కొల్లు మధుసూదన్‌రావు, డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, పర్వతం శ్రీధర్, గుండా జనార్దన్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, జుట్టుకొండ సత్యనారాయణ, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిలో రూ.1200కోట్లతో అభివృద్ధి పనులు

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గంలో తన ఏడాది పదవీకాలంలో రూ.1200కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే మందుల సామేలు వెల్లడించారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన ఆర్‌ఎస్ మెగా సూపర్‌మార్కెట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తుంగతుర్తిలో అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఈ ఏడాదిలో పూర్తి చేయించనున్నట్లు తెలిపారు. అలాగే రుద్రమ్మ చెరువును రిజర్వాయర్‌గా మార్చడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూత్‌కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, బైరబోయిన మహరాజు, సైదులు, దాసరి సోమయ్య, బైరబోయిన రామలింగయ్య, కసుకు శ్రీను, మాజీ జెడ్పీటీసీ అవిలయ్య, ఎండీ.సయ్యద్, దిర్శనపు కృష్ణమూర్తి, పులిచర్ల ప్రభాకర్, కుంభం సతీష్, మాదగాని విక్రం, పందిరి సురేందర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

వీరన్న ఆశయ సాధనకు కృషిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న దైద వెంకన్న

ఆత్మకూర్ (ఎస్) : మారోజు వీరన్న ఆశయ సాధనకు కృషిచేయాలని సీపీయూఎస్ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముక్కుడుదేవులపల్లి గ్రామంలో మారోజు వీరన్న జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొందరు స్వార్థ రాజకీయాల కోసం మారోజు వీరన్న పేరును వాడుకుంటున్నారని తెలిపారు. మా వాడలో మా రాజ్యం, బహుజన రాజ్యం కోసం దళిత బహుజన శ్రామిక వర్గాల పక్షాన పోరాడి బూటకపు ఎన్‌కౌంటర్లలో హత్య చేయబడిన అమరవీరుల ఆశయ సాధనకు పార్టీ క్రమశిక్షణలో ముందుకు సాగుతుందన్నారు. అనంతరం పార్టీ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. పార్టీ జిల్లా కార్యదర్శిగా బయ్యా వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులుగా మట్టపెల్లి యాదన్న, ఎర్ర సత్యం, కొండా శ్రీను, వీరన్న, రాజేష్, వెంకట్రాములు, మట్టపెల్లి లింగన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కళాకారులను ఆదుకోవాలి

పెన్‌పహాడ్ : పద్య నాటకాల కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ నాటక సమాజాల జిల్లా అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్యగౌడ్ కోరారు. బుధవారం మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ నాట్య కళామండలి కళాకారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన కళాకారులకు పెన్షన్లు, ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కనుమరుగవుతున్న పౌరాణిక సాంఘిక, నాటిక, నాటకాల కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించి కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పుల్లయ్యగౌడ్‌ను కళాకారులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో తెలంగాణ నాటక సమాజాల జిల్లా ప్రచార కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, సీనియర్ కళాకారులు సత్యనారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, పుల్లారెడ్డి, నూకల రాజ్యలక్ష్మి, ఎల్లయ్య, శ్రవణ్‌రెడ్డి, నరసింహచారి, అంజిరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి విలువలు నేర్పేది ఉపాధ్యాయులే



సూర్యాపేటటౌన్ : డీటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు



సూర్యాపేటటౌన్ : యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న నాయకులు

సూర్యాపేటటౌన్ : సమాజానికి విలువలు నేర్పేది ఉపాధ్యాయులేనని డాక్టర్ కె.రంగారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని డీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. డీటీఎఫ్ ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధత, సామాజిక బాధ్యతతో పనిచేస్తారని, సమాజంలో ఈ కొద్దిపాటి విలువలైనా బతికి ఉన్నాయంటే అది డీటీఎఫ్ ఉపాధ్యాయుల వల్లనే అని చెప్పక తప్పదన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య మాట్లాడుతూ.. ప్రైవేట్, కార్పొరేట్‌లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల నిలపడంలో డీటీఎఫ్ ఉపాధ్యాయులు ముందువరుసలో ఉండాలన్నారు. కార్యక్రమంలో సంఘంఆడిట్ రాష్ట్ర కమిటీ సభ్యులు సీహెచ్.వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ.రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.దశరథ రామారావు, పబ్బతి వెంకటేశ్వర్లు, కె.యోగానంద్, జిల్లా కార్యదర్శులు సిద్ధిక్‌పాషా, జి.వెంకటేశ్వర్లు, టి.ప్రభాకర్, సీనియర్ సభ్యులు వి.శ్రవణ్‌కుమార్, సీహెచ్ యాదగిరి, వై.చంద్రశేఖర్‌రెడ్డి, షేక్ ఉమర్, దేవేందర్, వెంకన్న పాల్గొన్నారు.

విద్యారంగం బలోపేతానికి యూటీఎఫ్ కృషి

ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి టీఎస్ యూటీఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.రాములు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించి మాట్లాడారు. నూతన సంవత్సరంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించుకునేందుకు పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె.యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కె.అరుణభారతి, పి.శ్రీని వాస్‌రెడ్డి, జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, బి.ఆడం, రమేష్, లాలు, పాండురంగాచారి, శ్రీను, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ

తిరుమలగిరి : పట్టణంలో తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని బుధవారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించబడుతున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన నిర్మాణానికి సంకెపల్లి విఠల్‌రెడ్డి రూ.2.12లక్షల116 అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా బాధ్యులు ఎం.పద్మారెడ్డి, ఎస్.నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బన్సారి నర్సయ్య, కోశాధికారి పి.సత్యనారాయణ, బి.నర్సయ్య, ఎస్.జయపాల్‌రెడ్డి, సత్తిరెడ్డి, కుమారస్వామి, రామ్‌రెడ్డి, అమృతారెడ్డి, నారాయణ, శ్రీరాములు, రాములు, విజయేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని రామన్నగూడెంలో గల కల్వరి ప్రేమప్రార్థన చర్చి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను బుధవారం పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్, స్థానిక పాస్టర్ కేలోతు చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో నీలమ్మ, రూత, జానయ్య, సువార్త, రాజు, శ్రీకాంత్, ప్రవీణ్, సోమన్న, ఊషయ్య, మరియమ్మ, సంఘస్తులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో క్యాలెండర్, డైరీ ఆవిష్కరిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు



అర్వపల్లి : క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్

కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం 17వ రోజు మహిళలు మంగళహారతులతో వచ్చి గోదాదేవికి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.

సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు

తుంగతుర్తి : మండల కేంద్రంలో శ్రీపట్టాబి సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకొని భక్తులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో పూజారి రామాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారుల ఇరుముడి

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో అయ్యప్ప మాలధారులకు బుధవారం ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మట్టయ్య, యువజన కాంగ్రెస్ మండల నాయకులు శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తుంగతుర్తి : మండల కేంద్రానికి చెందిన వీరబోయిన శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి స్నేహితులు బుధవారం శ్రీను చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.11,116 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గుండగాని ఉపేందర్, కారంపుడి మధు, కోదాటి విక్రంరావు, బత్తుల యుగేందర్, మట్టపల్లి శ్రీను, మద్దికుంట్ల రవి, నాగన్న తదితరుల పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళకు గాయాలు

ఆత్మకూర్ (ఎస్): మండల పరిధిలోని పాతర్లపహాడ్ గ్రామ స్టేజీ వద్ద బుధవారం ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మద్దిరాల మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన కొంతం బుచ్చమ్మ నూతన సంవత్సరం సందర్భంగా పాతర్లపహాడ్ గ్రామ స్టేజీ వద్ద ఉన్న చర్చికి ఆటోలో వచ్చింది. ఆటో దిగి చర్చి వైపు వెళ్తుండగా.. సూర్యాపేట నుంచి మహబూబాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఆమెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బుచ్చమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు స్పందించి ఆమెను 108 వాహనంలో సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బుచ్చమ్మ కుమారుడు పురుషోత్తం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.